## 'పట్నం' అరెస్ట్ అప్రజాస్వామికం

- మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్, నవంబర్ 13: కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అక్రమ అరెస్టు అనైతికమని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. కొడంగల్ నియోజకవర్గంలోని ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వడానికి ముందునుంచి వ్యతిరేకిస్తున్న లగచర్ల, రోటిబండ తండా, పులిచర్లతండా, దుద్యాల, పోలేపల్లి, హకీంపేట గ్రామ స్తులను బుధవారం కలవడానికి వెళ్తున్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని అక్రమంగా చేసిన అరెస్టును ఖండిస్తూ బుధవారం విలేకరులతో మాట్లాడారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ నాయకుడు ఆ ప్రాంత మాజీ ఎమ్మెల్యే అయిన పట్నం నరేందర్‌రెడ్డికి ఆ ప్రాంత వాసులు తమ సమస్యలను ఫోన్‌లో తెలియ జేస్తుంటారని.. అందులో భాగంగానే ఫార్మా బాధితులు కూడా 4నెలలుగా ఫోన్‌లో తమ సమస్యలు చెప్పి ఉండొచ్చని.. న్యాయబద్ధంగా చేస్తున్న ఆందోళనకు మద్దతు తెలియజేయాలని కోరి ఉండొచ్చని.. అంత మాత్రాన అధికారుల దాడి వెనకాల నరేందర్ రెడ్డి ప్రోద్బలం ఉందని చెబుతూ అరెస్ట్ చేయడం హేయమైన చర్య అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ తర ఫున ప్రధాన ప్రత్యర్థిగా నరేందర్ రెడ్డి పోటీలో ఉండ కూడదనే ఉద్దేశంతోనే పోలీసులతో తప్పుడు కేసులు పెట్టించి ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఆరోపించారు. ఎక్కడైనా కంపెనీలు ఏర్పాటు చేస్తే ఆయా కంపెనీ యజమానులే రైతులకు నచ్చజెప్పి తమకు కావాల్సినంత భూమిని తీసుకొని కంపెనీలను ఏర్పాటు చేస్తారన్నారు. కొడం గల్‌లో మాత్రం ప్రభుత్వమే దగ్గరుండి అధికారులతో ఒత్తిడి చేయించి రైతుల నుంచి బలవంతంగా భూములు ఇప్పించేందుకు ప్రయ త్నించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇలాంటి చర్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం మరో సారి పాల్పడితే బీఆర్‌ఎస్ తర ఫున ఆందోళనలు చేపడ తామని హెచ్చరించారు. బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌గుప్తా, పట్టణాధ్యక్షుడు చిన్న హన్మంతు, మండలా ధ్యక్షుడు ఎల్లా రెడ్డి పాల్గొన్నారు.



## అక్రమంగా కేసులో ఇరికించే ప్రయత్నం

- రైతులకు మద్దతిస్తే అరెస్టు చేస్తారా?
- మాజీ ఎమ్మెల్యే పట్నం, ఫార్మా బాధితులను విడుదల చేయాలి
- బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజేందర్‌రెడ్డి

నారాయ ణపేట, నవంబర్ 13: కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అరెస్టు అప్ర జాస్వామికం, అనైతికమని బీఆర్‌ఎస్ నారాయ ణపేట జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజేందర్ రెడ్డి బుధవారం ఖండిం చారు. ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వడానికి ముందునుంచి కూడా లగచర్ల, రోటిబండ తండా, పులిచర్ల తండా, దుద్యాల, పోలేపల్లి, హకీంపేట గ్రామ స్తులు వ్యతిరేకిస్తూ వస్తున్నారని.. అందులో భాగంగానే ఆయా గ్రామాల రైతులు నాలుగు నెలలుగా నిద్రా హారాలు మాని స్వచ్ఛందంగా ధర్నాలు, ఆందోళనలు చేపట్టి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆయా సందర్భాల్లో ఒక ప్రజాప్ర తిని ధిగా, ఆ ప్రాంత మాజీ ఎమ్మెల్యేగా పట్నం నరేందర్ రెడ్డి రైతులకు మద్దతు తెలిపి సంఘీభావం తెలియ జేశారని, అంతేకా కుండా బాధితుల తరపున పాదయాత్ర కూడా చేప ట్టేందుకు శ్రీకారం చుడితే కాంగ్రెస్ ప్రభుత్వం ఒత్తిడితో పోలీసులు బలవంతంగా అడ్డుకొని ఠాణాకు తరలించి పాదయాత్రను భంగం చేశారని విమర్శిం చారు. ఫార్మా కంపెనీ ఏర్పాటుతో భూములు కోల్పోయే వారి తరపున పోరాట సమితి నాయకుడి కాల్ లిస్టులో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి 42సార్లు మాట్లాడిన ట్లుగా కాంగ్రెస్ నాయ కులు – పోలీసులు చెబుతూ, అధికారులపై దాడి కేసులో నరేందర్ రెడ్డిని ఇరికించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. పోలీసులు వాస్తవ పరిస్థితులు తెలు సుకోకుండానే సీఎం రేవంత్‌రెడ్డి డైరెక్షన్‌లో పని చేస్తున్నారని ఆరోపిం చారు. కొడంగల్ నియోజకవర్గ ప్రజల్లో నరేందర్ రెడ్డికి వస్తున్న ఆదరణను చూసి తట్టు కోలేని ఫోర్ బ్రదర్స్ నయనా, భయనా బెదిరించి పోలీసులతో తప్పుడు కేసులు పెట్టించి ఇబ్బందులకు గురిచే స్తున్నట్లు ఉందని ఆరోపిం చారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి

## 'మేఘా'ను బ్లాక్ లిస్టులో పెట్టాలి

- అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారన్న కంపెనీకే మళ్లా ప్రాజెక్టులా..?
- హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- నిధుల ఖర్చుపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్, నవం బర్ 13 : మేఘా కంపెనీ అధినేత కృష్ణారెడ్డి పేరును బ్లాక్ లిస్టులో పెట్టాలని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ నేత నాగం జనార్దన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రాజెక్టుల పనుల్లో అవినీతి, అక్రమాలకు పాల్పడినట్లు ఇప్పటికే ఈ కంపెనీపై అభియోగాలు ఉన్నాయన్నారు. బుధవారం నాగర్‌క ర్నూల్ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ మేఘా కంపెనీ పనుల్లో అవినీతి జరిగిందం టూనే మళ్లీ అదే కంపెనీకి నారాయ ణపేట, మక్తల్, కొడంగల్ ప్యాకేజీ పనులు కట్ట బెట్టడం ఏమిటన్నారు. ఇది ప్రభుత్వ అవినీతికి అద్దం పడుతుందన్నారు. ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టులో రూ.5 వేల కోట్లకుపైగా ఈ కంపెనీ అవినీతికి పాల్పడినట్లు ఆరోపిం చారు. దోచుకున్నోడికే మళ్లీ దోచిపెట్టేం దుకు ప్రాజెక్టులను అప్పగిం చిందని ధ్వజమెత్తారు. ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫల మైందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. డిసెం బర్ 7వ తేదీలోగా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలపై, గెలు పొందిన తర్వాత నిధుల ఖర్చుపై శ్వేతపత్రం విడుదల చేయాలని నాగం డిమాండ్ చేశారు. ఉమ్మడి మహబూ బ్‌న గర్ జిల్లాను ఏదో చేస్తారని రేవంత్ ఇక్కడి ప్రజలను నమ్మబలికారు.. కానీ ప్రాజెక్టుల విషయంలోనే మీ పనితనం బయ టపడిందని విమర్శించారు. గత నెలలో కాగ్ నివేదికలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి, స్పీకర్ గడ్డం ప్రసా ద్‌కు ఫిర్యాదు చేసినట్లు సదరు ఉత్తరాలను మీడి యాకు చూపించారు. ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించి ప్రజల సొమ్మును కాపా డే దుకు పోరా టాలకు సిద్ధమవుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కక్షసా ధింపు చర్యలు పెరిగిపో యాయని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంతాల ప్రజల సమస్యలను గుర్తిం చడంలో, వాటిని పరిష్కరిం చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫల మైందని దుమ్మెత్తి పోశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు ఏమైందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే దేశంలో జరుగు తున్న అవినీతిని అరిక ట్టగలిగితే అమెరికా కన్నా అభివృద్ధిలో మన భారత్ ముందుంటుందని అభిప్రాయప డ్డారు. అప్పుడే మన దేశానికి మంచిరో జులు వస్తాయన్నారు. తాను ఏది మాట్లాడినా అవగాహనతో మాట్లా డతానని, తనతో అన్ని ఆధారాలు ఉంటాయని, సమాచారం ఉంటేనే మాట్లా డతానని తెలిపారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు అర్థం రవి, లక్ష్మయ్య, బాలా గౌడ్‌తదితరులు పాల్గొన్నారు.





# పట్నం అరెస్టుపై ఆగ్రహం

ఉమ్మడి జిల్లాలో భగ్గుమన్న బీఆర్‌ఎస్

- మిన్నంటిన నిరసనలు
- కోస్గిలో పార్టీ నేతల అరెస్టు
- రైతుల పక్షాన పోరాడితే అక్రమ కేసులా..? అంటూ ఆగ్రహం

మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి అరెస్టుపై బీఆర్‌ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి. బుధవారం వాకింగ్‌కు వెళ్లిన పట్నంను పోలీసులు అక్రమంగా అదుపులోకి తీసుకోవడంపై ఆగ్రహం వ్యక్తమైంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా గులాబీ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన తెలియజేశారు. బాధ్యతాయుతమైన నేతను అక్రమంగా కేసులో ఇరికించారని కన్నెర్ర చేశారు. ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వమంటూ కొడంగల్ నియోజకవర్గంలో దమనకాండ జరుగుతుందన్నారు. ఇక్కడి రైతులకు మద్దతిచ్చిన బీఆర్‌ఎస్ నేతలపై అక్రమ కేసులు పెట్టడం సరికాదని ప్రభుత్వానికి సూచించారు. సీఎం రేవంత్ సొంత నియోజకవర్గంలో ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి జైళ్లకు పంపించడం ఏమిటని, ఇదెక్కడి న్యాయమన్నారు. పట్నంపై పెట్టిన కేసును బేషరతుగా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాగా మాజీ ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు పట్నం అరెస్టును ఖండించారు. ప్రజాస్వామ్య హితంగా వ్యవహరించాల్సిన పోలీసులు అధికార పార్టీ కనుసన్నల్లో మెలుగుతున్నారని ఆరోపించారు.

– మహబూబ్‌నగర్, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



కోస్గిలో బీఆర్‌ఎస్ నేత రామకృష్ణను అరెస్టు చేసి తీసుకెళ్తున్న పోలీసులు



పట్నం అరెస్టును నిరసిస్తూ మద్దూరులో రోడ్డుపై బైఠాయించిన బీఆర్‌ఎస్ నాయకులు

## ట్రాన్స్‌ఫార్మర్ ఆఫ్ చేసి.. ఏబీ స్విచ్‌కు తాళం వేసిన రైతు

- సరిపడా కరెంట్ కావడం లేదని ఆగ్రహం
- 24 గంటలు గడి చినా పరి ష్కారం కరువు



ట్రాన్స్‌ఫార్మర్ ఏబీ స్విచ్‌కి వేసిన తాళం

అచ్చంపేట రూరల్, నవంబర్ 13 : పంటకు సరిపోను కరెంట్ సరఫరా కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసిన రైతు ట్రాన్స్‌ఫార్మర్ ఆఫ్ చేసి తాళం వేసిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లాలో చర్చనీయాం శంగా మారింది. స్థానిక రైతుల కథనం మేరకు.. అచ్చంపేట మండలం సింగారం గ్రామానికి చెందిన రైతు రాత్లావత్ శక్రునాయక్ 9 నెలలుగా సరిపడా, నాణ్యమైన కరెంట్ అందక పోవడంతో తాను సాగు చేసిన వేర్వేరు పంటలు దిగుబడి తగ్గిందని వాపో యాడు. శక్రునాయ క్‌కు రెండెకరాల పొలం ఉండగా.. మరో రెండెకరాలు కౌలుకు తీసుకొని వేరు శగ పంట సాగు చేశాడు. అయితే రైతు బోరుకు కరెంట్ సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్‌పై లోడ్ అధికంగా పడుతుండడంతో లోవో ల్టేజీతో మో టర్ నడిచేది కాదు. ఈ విషయాన్ని గతంలోనూ విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోక పోవడంతో రై తు ఆగ్రహం వ్యక్తం చేశాడు. మరో సారి లైన్‌మెన్ శంకర్‌కు సమాచారమివ్వగా.. జూన్‌యర్ లైన్‌మెన్ సీతారాంను అక్కడకు పంపించాడు. రైతుకు అతను నచ్చజెప్పేందుకు ప్రయ త్నించినా వినకుండా సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ఏబీ స్విచ్ ఆఫ్ చేసి తాళం వేశాడు. ఈ విషయాన్ని ఏఈ ఆంజనేయులుకు తెలియ జేయగా సాయంత్రం 6 గంటల సమయంలో జూనియర్ లైన్‌మెన్‌ను పంపించారు. రైతుతో మాట్లాడినా వినలేదు.. ఏఈతో పాటు ఉన్నతా ధికారులు వచ్చి తనకు స్పష్ట మైన హామీ ఇస్తేనే తాళం తీస్తానని చెప్పడంతో ఏఈకి సమాచారం ఇవ్వగా.. గురువారం వెళ్దామని చెప్పడంతో కరెంట్ ఉద్యోగి అక్కడి నుంచి వెనుదిరిగాడు. కాగా తాళం అలాగే ఉండడంతో పలువురు రై తులు ఆందో ళన చెందుతున్నారు. తాళం వేసి 24 గంటలు గడిచినా అధికారులు, ప్రభుత్వం పట్టిం చుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో ఉన్న దాదాపు 70 ఎకరాల్లో సాగైన పంటలు నీళ్లు లేక ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని 20 మంది రైతులు వాపోయారు. కాంగ్రెస్ వచ్చాకే తమకు కరెంట్ కష్టాలు మళ్లా మొదల య్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.

### మా పొలాలు ఎండుతున్నాయి



తమ బోరు మోటర్లకు కరెంట్ సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో 15 మంది రైతుల మోటర్లు ఉన్నాయి. శక్రునాయక్ పొలం దూరంగా ఉండడంతో అతడి పొలంలోని బోరు మోటరు సక్రమంగా నడవడం లేదు. దీంతో అతడు సాగు చేసిన వేరుశనగ పంట ఎండి పోతుంది.. తాళం వేయడంతో తమ పంటలకు నీరం దించే పరిస్థితి లేదు. విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి సమస్యకు పరి ష్కారం చూపాలి.

– గండికోట శ్రీను, రైతు, సింగారం

### పట్టించుకోవడం లేదు




తన పొలానికి కరెంట్ సరఫరా కాకపోవడంతో వేరు శగ పొలం ఎండుతుందని రైతు ట్రాన్స్‌ఫార్మర్ ఏబీ స్విచ్ ఆఫ్ చేసి తాళం వేశాడు. ఒక రోజు దాటినా కరెంట్ అధికారులు స్పందిం చడం లేదు. రైతుల పంటలు ఎండుతున్నా పట్టిం చుకోరా..? సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమ య్యారు. రైతులకు నాణ్యమైన కరెంట్‌ను సర ఫరా చేసేం దుకు అధికారులు కృషి చేయాలి.

– చంద్రునాయక్, రైతు

## ఓటరు జాబితాలో అవకతవకలు

- గ్రామసభను అడ్డుకున్న స్థానికులు

మానవ పాడు, నవం బర్ 13: రాజకీయ నాయకుల అండదండలతో ఓ టరు జాబితానే తారుమారు చేసి గ్రామ స్తుల మధ్య చిచ్చుపెట్టిన ఘటన మండలంలోని బోర వెల్లిలో ఆలస్యంగా వెలుగు చూసింది. నాలుగు నెలలుగా ఓటరు జాబితా సవరిం చాలని ఎన్నోమార్లు అధికారులకు విన్న వించుకున్నా.. పెడ చెవిన పెట్టడంతో బుధవారం గ్రామంలో నిర్వహి స్తున్న ఉపా ధిహామీ గ్రామసభను గ్రామ స్తులు అడ్డుకున్నారు. ముందుగా ఓటరు జాబితాను సవరిం చాలని లేనిప క్షంలో ఉపాధి గ్రామసభ వద్దని అడ్డుకున్నారు. ఓటరు జాబితాలో 1వ వార్డు నుంచి 12వ వార్డు వరకు ఇష్టం వచ్చినట్లు అక్కడి ఓట్లను ఇక్కడికి.. ఇక్కడి ఓట్లు అక్కడి తారుమారు చేసి పంచాయతీ కార్యదర్శి రాజకీయం చేస్తున్నారని, ఎంపీడీవో కూడా పట్టిం చుకోవడం లేదని గ్రామ స్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు స్పందిం చక పోతేరాబోయే ఎన్నికలను అడ్డుకుం టామని మండిప డ్డారు. ఉపాధి హామీ గ్రామసభను అడ్డుకోవడంతో.. కొంత సమయం ఇస్తే ఓటరు జాబితా మళ్లీ మార్పు చేసి యాథా విధిగా కొత్త జాబితాను అందిస్తామని ఎంపీడీవో నచ్చజెప్పడంతో గ్రామ స్తులు శాంతిం చారు.



ఎంపీడీవో వాగ్వాదానికి దిగిన బొరవెల్లి గ్రామస్తులు

## అర్హులందరికీ పథకాలు అందిస్తాం

- అలం పూర్ ఎమ్మెల్యే విజయుడు

అలం పూర్ చౌరస్తా, నవం బర్ 13: ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకాన్ని ప్రజలకు అందేలా చూస్తానని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. బుధవారం అలంపూర్ చౌర స్తాలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కల్యా ణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అలంపూర్, వడ్డేపల్లి, ఉండవెల్లి, రాజోళి మండలాలకు చెందిన లబ్ధిదారులకు రూ.98,11,368 చెక్కులను అంద జేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ప్రజా ప్రతిని ధులు. పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

## మాఫీ డబ్బుల కోసం ప్రదక్షిణలు

- పీఏసీసీఎస్ చుట్టూ మహిళా రైతు చక్కర్లు
- ఖాతాలో నిధుల్లేవం టున్న అధికారులు




రుణమాఫీ కోసం తిరుగుతున్న మహిళా రైతు

మానవ పాడు నవం బర్13 : రుణమాఫీ డబ్బులు ఇవ్వాలని మహిళా రైతు పీఏసీసీఎస్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు నిధులు లేవంటూ నిర్లక్ష్యం వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించినప్పటికీ ఖాతాలో నిధులు లేవు.. నిధులు వచ్చిన తర్వాత జమ చేస్తాం అంత వరకు వేచి ఉండాల్సిందేనంటూ మహిళా రైతును కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారు. మండల కేంద్రానికి చెందిన గోపమ్మకు సందా పురం శివారులో 30గుం టల పొలం ఉన్నది. ఆ పొలంపై స్థానిక పీఏసీసీఎస్‌లో రూ.29వేల రుణం పొందింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రక టించిన రుణమాఫీ జాబితాలో మొదటి విడుతలో గోపమ్మకు మాఫీ వర్తిం చింది. పీఏసీసీఎస్ అధికారులు మాఫీ కాలేదని గోప్యంగా ఉంచారు. మహిళా రైతుకు ఎక్కడికి వెళ్లి అడగాలో తెలియక రుణమాఫీ కాలేదని ఊరుకుం డిపో యింది. కొందరు రైతులు నీకు కూడా రుణమాఫీ అయిందని తెలపడంతో కార్యాలయానికి వెళ్లి అధికారులను నిలదీసింది. అవును నీకు ఇటీవల రుణమాఫీ వచ్చిందని.. కాగితాలు తీసుకరావాలని నీకు డబ్బులు వస్తాయని తెలిపారు. నెల రోజులుగా రుణమాఫీ డబ్బుల కోసం తిరుగు తున్నా ఆ మహిళకు రుణమాఫీ డబ్బులు రాలేదు. నిధులొచ్చాక నీకు ఖాతాలో జమ చేస్తామని సదరు మహిళకు అధికారులు చెప్పినట్లు తెలు స్తోంది. రుణమాఫీ నిధులు రాకపోవడమేమిటని అందరూ ఆశ్చర్యపోతున్నారు. మహిళా రైతు మాత్రం ప్రతిరోజూ కార్యాలయం చుట్టూ ప్రద క్షిణలు చేస్తూనే ఉంది. కొత్త రుణం తోపాటు మాఫీ నిధులు ఒకేసారి ఇస్తామని.. నిధులు వచ్చేంతవరకు వేచి ఉండాల్సిందేనని పీఏసీసీఎస్ అధికారి ప్రభాకర్ తెలిపారు.

## కాంగ్రెస్ నేతల బాహాబాహీ

- ఎమ్మెల్యే ఎదుటే రెచ్చిపోయిన లీడర్లు
- అసహనం వ్యక్తం చేసిన శాసనసభ్యుడు
- పాలమూరు క్యాంప్ కార్యాలయంలో సీసీ కెమెరా రికార్డులు మాయం



మహబూబ్‌నగర్, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : పాలమూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇద్దరు కాంగ్రెస్ నేతలు గొడవకు దిగిన సంఘటన చర్చనీయాంశంగా మారింది. ఇరువురు తిట్టుకుంటూ.. కొట్టుకున్నంత పనిచేశారని సదరు పార్టీ కార్యకర్తలే గుసగుసలాడుతున్నారు. వీరు కొట్లాడుతుండగా.. ఇరు వర్గాలకు చెందిన కార్యకర్తలు భారీగా క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారని.. దీంతో స్థానిక ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది. వారం రోజుల కిందట కూడా ఇలాగే గొడవ పడితే శా సన సభ్యుడు జోక్యం చేసుకొని సర్ది చెప్పినట్లు పార్టీ నేతలు అంటున్నారు. తాజాగా ఇరువర్గాలు చీలిపోయి నువ్వెంతంటే.. నువ్వెంతంటూ గొడవకు దిగినట్లు.. అర్ధరాత్రి వరకు తిట్ల పురాణం నడిచిందని ఆ పార్టీ నేతలే పేర్కొంటున్నారు. బాహాబాహీకి దిగిన వారిలో ఓ ప్రజాప్రతినిధి బావమరిది.. ముఖ్య అనుచరులే ఉన్నట్లు చెవులు కొరుక్కొంటున్నారు. ఈ వ్యవహారం బయటపడడంతో జిల్లా కేంద్రంలో జోరుగా చర్చ నీయాంశమవుతోంది. ఇదిలా ఉండగా జిల్లా కేంద్రంలో పాత కాంగ్రెస్ నేతలకు, ఎమ్మె ల్యే అనుచరులకు మధ్య అస్సలు పొసగడం లేదు.. దీంతో ఈ రచ్చ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరగడంతో ఆ పార్టీలో హాట్‌టాపిక్‌గా మారింది. ఇదిలా ఉండగా.. క్యాంప్ కార్యాలయంలో జరిగిన గొడవలు ఎక్కడ బయటికి పొక్కుతాయనో భయపడి సీసీ కెమెరా రికార్డులు మాయం చేసినట్లు ప్రచారం జరిగింది. చివరకు ఎమ్మెల్యే ఈ ఇద్దరు నేతల తీరుపై మండిపడినట్లు తెలుస్తోంది. కాగా పార్టీలో రెడ్డి, బీసీలుగా విడిపోయారని పేరు చెప్పడానికి ఇష్టపడని ఓ కాంగ్రెస్ నేత మీడియాకు లీకులిచ్చారు. మొత్తంపైన ఏడాది గాకముందే పార్టీ నేతల తీరుపై సొంత పార్టీలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## జూపల్లి మాటకు విలువేదీ?

- చేపపిల్లలు బాగా లేవని మంత్రి రిజక్ట్ చేసినా తర్వాతవదిలిన అధికారులు



కృష్ణానదిలో వదిలేందుకు తీసుకొచ్చిన సైజ్ తక్కువగా.. నాణ్యతగా లేని చేపపిల్లలు

కొల్లా పూర్, నవం బర్ 13 : సొంత నియో జకవర్గంలో మంత్రి జూపల్లి మాటను అధికారులు లెక్కచేయలేదని తెలిసింది. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా సోమ శిల వద్ద కృష్ణానదిలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో 5 లక్షల చేపపిల్లల విడుదలకు మంత్రితో పాటు కలెక్టర్ సంతోష్ హాజరయ్యారు. అయితే చేపపిల్లలను పరి శీలిం చిన మంత్రి షాక్ అ య్యారు. 80 శాతం చేప పిల్లలు నాణ్యతగా లేవని, సైజ్ చాలా చిన్నగా ఉన్నదంటూ రిజక్ట్ చేయాలని అధికారులను ఆదేశించారు. చేప పిల్లల కొనుగోలు విషయం లో రూ.15 లక్షల తేడా వస్తున్నట్లు పేర్కొన్నారు. సాక్షాత్తు నేను, జిల్లా కలెక్టర్ ఉంటేనే ఇలాంటి చేపపిల్లలు వదులుతున్నారు.. మేము లేని సమయంలో ఎలాంటి చేప పిల్లలు విడుదల చేస్తున్నారని మత్స్యశాఖ అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

### మంత్రి మాట బేఖాతరు..

కృష్ణాన దిలో వదిలేందుకు తీసుకొచ్చిన చేప పిల్లలు చిన్నగా ఉన్నాయని, బాగా లేవని మంత్రి జూపల్లి విడుదల చేయొద్దని సూచిం చారు. తర్వాత వాటిని అక్కడ వదలకుండా సింగోటం రిజర్వాయర్‌లో విడిచిపెట్టారు. అధికారులు అక్కడి మత్స్యకారులను మభ్యపెట్టి చచ్చిన చేప పిల్లలను, సైజ్ తక్కువగా ఉన్న వాటిని రిజర్వాయర్‌లో వదిలారు. కొందరు మత్స్యకారులు చేపపిల్లలు నాణ్యతగా లేవని.. 250 గ్రాముల కంటే సైజ్ పెర గదని.. తమ రిజర్వాయర్‌లో వదిలి పెట్టవద్దని చెప్పినా వినకుండా విడుదల చేసినట్లు తెలిసింది. ఇక్కడ లక్ష చేప పిల్లలు విడుదల చేస్తామని అధికారులు చెప్పినా.. వాటిని లెక్క పెట్టిం చగా 35,600 మాత్రమే ఉన్నట్లు తెలిసింది. వీటిలో 85 శాతం నాణ్యతాలోపంగా ఉన్నాయి. సింగోటం రిజర్వాయర్‌లో వదిలిన చేప పిల్లలు అధికంగా రెండు ఇంచులకు మించి లేవు. కాగా మంత్రి, కలెక్టర్ తిరిగి వెళ్లాక వద్దని చెప్పిన చేప పిల్లలను మత్స్య సంఘం నేతలు సోమ శిల వద్ద కృష్ణాలో దాదాపు 4 లక్షల వరకు విడుదల చేశారు.



సోమశిల వద్ద చేపపిల్లలను పరిశీలిస్తున్న మంత్రి జూపల్లి